## 599కే ఎయిర్ ఇండియా టికెట్

న్యూఢిల్లీ, మార్చి 12: ఎయిర్ ఇండియా ప్రీమియం క్లాస్ వినియోగదారులను ఆకట్టుకోవాలనే ఉద్దేశంతో ప్రత్యేక ఆఫర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ ఆఫర్ కింద ప్రారంభ విమాన టికెట్ ధరను రూ.599గా నిర్ణయించింది. స్వల్పకాలం మాత్రమే అందుబాటులో ఉండనున్న ఈ ప్రత్యేక ఆఫర్ దేశీయంగా 39 రూట్లలో నడుస్తున్న విమానాలకు వర్తించనున్నది.

## కోరమాండల్ చేతికి ఎన్‌ఏసీఎల్

న్యూఢిల్లీ, మార్చి 12: ప్రముఖ ఎరువుల తయారీ సంస్థ కోరమాండల్ ఇంటర్నేషనల్.. హైదరాబాద్‌కు చెందిన ఎన్‌ఏసీఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌ను హస్తగతం చేసుకోబోతున్నది. రూ.820 కోట్లతో 53 శాతం వాటాను కొనుగోలు చేసిన సంస్థ..మరో 26 శాతం అదనపు వాటాను ఓపెన్ ఆఫర్ ద్వారా కొనుగోలు చేయడానికి సిద్ధమైంది. ఈ విషయాన్ని సంస్థ బీఎస్ఈకి సమాచారం అందించింది. 53.13 శాతం వాటాకు సమానమైన 10,68,96,146 ఈక్విటీ షేర్లను కొనుగోలు చేయడానికి కంపెనీ బోర్డు అనుమతినిచ్చింది. ఇందుకు సంబంధించి కోరమాండల్ ఇంటర్నేషనల్, ఎన్‌ఏసీఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, కే లక్ష్మి రాజు(ప్రమోటర్), బ్రైట్ టౌన్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వయిజర్ ప్రైవేట్ లిమిటెడ్‌లు వాటా కొనుగోలు ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ కొనుగోలు ఒప్పందం వచ్చే కొన్ని నెలల్లో ముగియనున్నదని కోరమాండల్ వర్గాలు వెల్లడించాయి.

## సిప్‌లకు తగ్గుతున్న ఆదరణ

న్యూఢిల్లీ, మార్చి 12: ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌ల్లోకి పెట్టుబడులు గత నెల ఫిబ్రవరిలో తగ్గుముఖం పట్టాయి. గతంతో పోల్చితే 26 శాతం పడిపోయి రూ.29,303 కోట్లకే పరిమితమయ్యాయి. అంతకు ముందు నెల జనవరిలో రూ.39,688 కోట్లుగా, డిసెంబర్‌లో రూ.41,156 కోట్లుగా ఉండటం గమనార్హం. స్టాక్ మార్కెట్ ఒడుదొడుకుల నడుమ స్మాల్, మిడ్‌క్యాప్ స్కీముల్లో పెట్టుబడులు క్రమేణా క్షీణిస్తున్నట్టు మార్కెట్ నిపుణులు చెప్తున్నారు. ఫిబ్రవరిలో స్మాల్‌క్యాప్‌లోకి ఇన్వెస్ట్‌మెంట్లు రూ.3,406 కోట్లుగా, మిడ్‌క్యాప్‌లోకి రూ.3,722 కోట్లుగా ఉన్నాయి. జనవరిలో ఇవి వరుసగా రూ.2,866 కోట్లు, రూ.3,063 కోట్లుగా ఉన్నాయి. ఇక సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ల (సిప్)లోకి గత నెల వచ్చిన పెట్టుబడుల విలువ రూ.25,999 కోట్లుగా ఉన్నది. అయితే ఇది మూడు నెలల కనిష్ఠం. జనవరిలో రూ.26,400 కోట్లు, డిసెంబర్‌లో రూ.26,459 కోట్లుగా ఉన్నాయి.

# అమెరికాతో అంటకాగొద్దు

- కేంద్రప్రభుత్వ వైఖరి దేశానికి నష్టమే
- ట్రంప్ ఒత్తిళ్లకు మోదీ తలొగ్గడం దురదృష్టకరం

అగ్రరాజ్యం స్వార్థ ప్రయోజనాలను గుర్తించాలి

ప్రముఖ రాజకీయ-ఆర్థిక విశ్లేషకులు డీ పాపారావు



హైదరాబాద్, మార్చి 12 (నమస్తే తెలంగాణ బిజినెస్ బ్యూరో): ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఇప్పుడు అమెరికా భయం పట్టుకుంది. ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలకు దిగుతుండటమే ఇందుకు కారణం. ఇరుగుపొరుగు దేశాలకు ఇప్పటికే సుంకాల సెగను తగిలించిన ట్రంప్.. వచ్చే నెల నుంచి భారత్‌కూ అది తప్పదని ప్రకటించేశారు. ఇక మన పొరుగు దేశం చైనాతో అమెరికా ఎప్పుడూ కాలు దువ్వుతూనే ఉంటుంది. ఇందుకు అనేక సమీకరణాలున్నాయి. ఈ విషయంలో ట్రంప్ రెండాకులు ఎక్కువే చదువుకున్నారు. అందుకే తొలిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడైనా లేక మలిసారి అధ్యక్షుడిగా ఎన్నికై వచ్చినా చైనాపై గుడ్లురిమే చూస్తున్నారు. కానీ ఇక్కడ నొక్కిమరీ చెప్పుకోవాల్సిందేమిటంటే.. అమెరికా, ముఖ్యంగా ట్రంప్ నాకు ప్రాణమిత్రుడంటూ ప్రధాని నరేంద్ర మోదీ తిరుగుతున్నా.. భారత్‌పై సుంకాల సమరానికి తెరలేవడమే. ఇదే అంశంపై ప్రముఖ రాజకీయ-ఆర్థిక విశ్లేషకులు డీ పాపారావు 'నమస్తే తెలంగాణ'తో ప్రత్యేకంగా మాట్లాడారు.

**ఇదీ సంగతి..**

అన్ని దేశాలను చూసినట్టుగానే ట్రంప్ భారత్‌నూ చూస్తున్నారు. కానీ ఇది అర్థం కాని మన పాలకులు ట్రంప్ సేవలో తరించిపోతున్నారు. ఆయన అడుగులకు మడుగులొత్తుతూ వంగి వంగి దండాలు పెట్టడమే కాదు.. సాష్టాంగపడిపోతుండటం నిజంగా దురదృష్టకరం. అమెరికా-భారత్ రాజకీయాల్లో భావసారుప్యత కలిగిన రిపబ్లికన్ పార్టీ, బీజేపీలకు పెద్దలుగా ఉన్న ట్రంప్, మోదీలు.. అంతర్జాతీయ వేదికలపై చెట్టాపట్టాలేసుకుని తిరిగినా భారత్‌ను ఓ అవసరంగా అగ్రరాజ్యం చూస్తున్నదే తప్ప మరొకటి కాదు. ప్రధానంగా అన్నింటా తమ ఆధిపత్యానికి అడ్డుగా వస్తున్న చైనాను దెబ్బతీయాలంటే ప్రత్యామ్నాయం భారతేనని అమెరికాకు బాగా తెలుసు. అయితే చైనాతో మనకున్న (బీజేపీ భావజాలం) విభేదాల దృష్ట్యా అమెరికాను గుడ్డిగా అనుసరిస్తుండటమే కేంద్ర ప్రభుత్వం చేస్తున్న తప్పు అని చెప్పక తప్పదు. చైనాపై అమెరికాకున్న కసి తీరితే.. అప్పుడు భారతే టార్గెట్ అన్నది మరువద్దు. నిజానికి ట్రంప్ తమ దేశ ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నారుగానీ భారత్‌కు ప్రత్యక్షంగానైనా, పరోక్షంగానైనా చేస్తున్న మేలేమీ లేదు. మొదట్నుంచీ ట్రంప్ వైఖరి 'మీ ఇంటికొస్తే ఏం ఇస్తారు.. మా ఇంటికొస్తే ఏం తెస్తారు' అన్నట్టుగానే ఉంటున్నది. తాను చెప్పదల్చుకున్నది ట్రంప్ సూటిగా చెప్తున్నా.. చైనాపై అమెరికా సుంకాలు పెంచితే ఏర్పడే వాణిజ్య యుద్ధం మనకు కలిసొస్తుందేమోనన్న భ్రమలో భారత్ ఉండటం చాలా విచారకరమే. ట్రంప్ టారిఫ్‌లతో భారతీయ ఫార్మా రంగానికి ఎదురుదెబ్బే. ఇక్కడి నుంచి ఎగుమతి అవుతున్న జనరిక్ ఔషధాలతో అమెరికన్ల వైద్య ఖర్చులు గణనీయంగా తగ్గిపోతున్నాయి. అయినప్పటికీ మా దేశంలోకి వచ్చే ఫార్మా దిగుమతులపై సుంకాలు పెంచుతామని ట్రంప్ చెప్పడం.. దానికి బెంబేలెత్తిపోయి అమెరికా నుంచి దిగుమతి అవుతున్న వస్తూత్పత్తులపై సుంకాలను తగ్గించడం, మరికొన్నింటినీ పరిశీలిస్తుండటం మోదీ సర్కారు అపరిపక్వతకు నిదర్శనం. పైగా ట్రంప్ ఒత్తిళ్లకు తలొగ్గి అవసరం లేకున్నా, నష్టమని తెలిసినా.. అమెరికా నుంచి రక్షణ, చమురు దిగుమతుల్ని చేసుకోవాలనుకోవడం భారత ఆర్థిక వ్యవస్థకే ముప్పు. రష్యా, అరబ్ దేశాలతో పోల్చితే అమెరికాలోని శిలాజ ఇంధనం ఖరీదెక్కువ. అయితే 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యం 500 బిలియన్ డాలర్లకు పెంచుకోవాలని అమెరికా-భారత్ భావిస్తున్న నేపథ్యంలో మనపై ఈ భారం తప్పేట్టు లేదు. మన దగ్గర్నుంచి ఏం కొంటామన్నది చెప్పని ట్రంప్ సర్కారు.. మా దగ్గర్నుంచి మాత్రం ఇంత కొనాలని భారత్‌ను ఆదేశిస్తుండటం అమెరికా ఆధిపత్య ధోరణికి నిలువుటద్దమే.

**అన్నింటా వైఫల్యం**

వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) అమలు, పాత పెద్ద నోట్ల రద్దు నిర్ణయం, కరోనాను ఎదుర్కోవడం, ద్రవ్యోల్బణం అదుపు, నిరుద్యోగం ఇలా చెప్పుకుంటూపోతే గడిచిన దాదాపు పదకొండేండ్లలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అన్నింటా విఫలమైందనే చెప్పవచ్చు. చివరకు 'మేక్ ఇన్ ఇండియా' అంటూ తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రకటించిన పీఎల్ఐ స్కీమ్ కూడా దాదాపు ఉత్తదే అని తేలిపోయింది. ఇప్పుడు ట్రంప్ టారిఫ్‌లను పెంచితే భారత్‌లో తయారై అమెరికాకు ఎగుమతి అవుతున్నవన్నీ ఒక్కసారిగా పిరమైపోతాయి. ముఖ్యంగా దేశంలో తయారవుతున్న స్మార్ట్‌ఫోన్లకు అమెరికాలో ధరలు పెరిగి గిరాకీ తగ్గిపోతుంది. ఇదే జరిగితే ఇక్కడున్న యాపిల్ (ఐఫోన్) తదితర సంస్థలన్నీ వెనక్కిపోవడం ఖాయమే. అల్యూమినియం, ఉక్కు మరికొన్నింటిపైనా సుంకాల భారం తప్పడం లేదు. కాబట్టి స్పష్టంగా చెప్పాలంటే ట్రంప్ టారిఫ్‌లతో భారత్‌కే ఎక్కువ నష్టం. అమెరికా నిర్ణయాలకు చైనా గట్టిగా స్పందిస్తుండటంతో దానికొచ్చే నష్టమేమీ లేదు. ఎటొచ్చి అటు అమెరికాకు, ఇటు చైనాకు దగ్గర కాలేక రెంటికీ చెడ్డ రేవడిలా మిగిలేది భారతే. ఈ ట్రేడ్ వార్‌తో చైనా నుంచి పరిశ్రమలు భారత్‌కు వచ్చినా.. అవే సుంకాలు ఇక్కడా ఉన్నందున కార్పొరేట్లు ఆఖరుకు అమెరికాకే వెళ్లిపోయే వీలున్నది. అయితే వాణిజ్యం విషయంలో కలిసి నడుద్దామంటూ ముందుకొచ్చిన చైనాతో భారత్ జట్టు కడితే లాభదాయకమనే చెప్పవచ్చు. సుంకాల సెగను తప్పించేందుకు ఆగమేఘాలపై అమెరికాకు వెళ్లిన మన వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్‌తో ఒనగూరిందేమీ లేదు మరి. మొత్తానికి ట్రంప్ దృతరాష్ట్ర కౌగిలి నుంచి మోదీ బయటపడితేనే భారత్‌కు భవిష్యత్తు. దేశ ప్రయోజనాలను ఫణంగా పెట్టైనా, పార్టీ ప్రయోజనాలను చూసుకుంటే మాత్రం అంతకన్నా ఘోర తప్పిదం మరొకటి ఉండదు.



డీ పాపారావు (9866179615)
ప్రముఖ రాజకీయ-ఆర్థిక విశ్లేషకులు
(సమాధిలోకి-సామ్రాజ్యవాదం, మానవాళికి మహోదయం పుస్తకాల రచయిత)

### జీటీఆర్ఐదీ ఇదే మాట..

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బెదిరింపులకు మోదీ సర్కారు అనవసరంగా భయపడిపోతున్నదని అంతర్జాతీయ ఆర్థిక విశ్లేషణ సంస్థ గ్లోబల్ ట్రేడ్ రిసెర్చ్ ఇనీషియేటివ్ (జీటీఆర్ఐ) అభిప్రాయపడుతున్నది. ట్రంప్ టారిఫ్‌లకు బెంబేలెత్తిపోయి చర్చలు జరుపాల్సిన పనిలేదని జీటీఆర్ఐ వ్యవస్థాపకుడు అజయ్ శ్రీవాత్సవ అంటున్నారు. చైనా, కెనడా, యూరోపియన్ యూనియన్ దేశాలు స్పందిస్తున్నట్టుగానే ట్రంప్ సుంకాల విషయంలో భారత్ వైఖరి ఉండాలని సూచించారు. అమెరికా మోటర్‌సైకిళ్లు తదితరాలపై సుంకాలను తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో జీటీఆర్ఐ వ్యాఖ్యలు ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నాయి. అమెరికా ప్రయోజనాలు ఎక్కువగా ఉండేలా ట్రంప్ చేస్తున్న ఒత్తిళ్లకు భారత ప్రభుత్వం తలొగ్గితే నష్టమేనంటున్న ఆయన.. తప్పుడు గణాంకాలు, సమాచారంతో ట్రంప్ సర్కారు లేనిపోని విమర్శలకు దిగుతున్నదని మండిపడ్డారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం అమెరికా డిమాండ్లను ప్రాధాన్యతాంశంగా పరిగణిస్తుండటం ఇప్పుడు పెద్ద ఎత్తున విమర్శలకు తావిస్తున్నది.




హైదరాబాద్‌కు సమీపంలోని తునికి బొల్లారం వద్ద లీన్ తయారీ కేంద్రం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ఆజాద్ ఇంజినీరింగ్ చైర్మన్ రాకేశ్ చోప్దార్, రాష్ట్ర ఐటీ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్ తదితరులు

## ఆజాద్ లీన్ తయారీ యూనిట్

హైదరాబాద్, మార్చి 12: రాష్ర్టానికి చెందిన కాంప్లెక్స్ విడిభాగాల తయారీ సంస్థ ఆజాద్ ఇంజినీరింగ్.. హైదరాబాద్‌కు సమీపంలోని తునికి బొల్లారం వద్ద లీన్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించింది. మిత్సుబిషి హెవీ ఇండస్ట్రీస్ కోసం ప్రత్యేకంగా ఈ యూనిట్‌ను నెలకొల్పింది. 7,200 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ యూనిట్‌లో ప్రస్తుతం 200 మంది ప్రతిభ కలిగిన ఉద్యోగులు పనిచేస్తున్నారని, త్వరలో మరింత మందిని నియమించుకోనున్నట్లు ఆజాద్ ఇంజినీరింగ్ చైర్మన్, సీఈవో రాకేశ్ చోప్దార్ తెలిపారు. నాణ్యత, సృజనాత్మకత, ఖచ్చితమైన ఇంజినీరింగ్ పట్ల మా అచంచలమైన నిబద్ధతకు ఈ యూనిట్ మైలురాయిగా నిలువనున్నదన్నారు.


హోళి శుభాకాంక్షలతో...
రేపే బ్రహ్మాండమైన విడుదల




దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.15

SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.15,2.15,6.15,9.15
SVC శివశక్తి ఎ/సి - కాప్రా 11.15,2.30,6.00,9.30
SVC సంగీత - ఆర్.సి.పురం 11.00,2.30,6.15,9.30
SVC యాదగిరి ఎ/సి - సంతోష్‌నగర్ 11.00 AM, 2.00 PM
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.30,2.30,6.30,10.00

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 9.00,11.15,2.40,8.10,11.00
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 10.10,7.45,10.50 PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.35,1.40,7.55,11.00
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.05,1.10,4.00,7.35,10.40
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.40,1.45,4.50,7.55,11.00
PVR గలేరియా - పంజాగుట్ట 10.20,1.25,4.30,7.35,10.40
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.00,1.05,4.10,7.15,10.20
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.00,1.25,4.30,7.35,10.40
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 10.10,4.35,7.35,10.40
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.35,1.40,7.55,11.00
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 10.05,1.10,7.25,10.30
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 10.15,4.40,7.45,10.50
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 10.10,4.10,7.15,10.20
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 10.10,1.05,4.10,7.15,10.20
Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 10.10,1.05,4.10,7.15,10.20
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.10,1.05,4.10,7.15,10.20

Cinépolis సుధ ఎ/సి - శాలిబండ 10.30,1.35,8.15,11.20
Cinépolis టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి 10.00,2.05,4.10,7.15,10.20
ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.20,1.25,4.30,7.35,10.40
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.20,1.25,4.30,7.35,10.40
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 10.30,1.30,7.40,10.40
INOX సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ 10.00,1.05,4.30,7.40,10.50
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 10.30,1.35,4.40,7.45,10.50
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 1.45,4.50,7.55,11.00
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 10.30,1.35,7.55,11.00
మీరజ్ సినిమాస్ - చందానగర్ 10.30,1.35,7.55,11.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.15,7.45,10.50 PM
లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.15,7.45,10.50 PM
AMR ఎఎంఆర్ - మౌలాలి
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.40,1.35,7.25,10.20

ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40,1.35,4.30,7.25,10.20
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 10.40,1.35,7.25,10.20
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 10.30,1.30,4.30,7.15,10.15
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.30,1.45,4.30,7.30,10.50
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా 10.30,1.25,7.20,10.25
ASIAN సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.40,1.35,4.30,7.25,10.20
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 10.00,1.00,4.20,7.15,10.30
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 10.35,1.05,4.30,7.20,10.30
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 11.00 AM 7.30 PM
TIVOLI టివోలి - సికింద్రాబాద్
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00,9.00 PM
ASIAN షా కాంప్లెక్స్ - చింతల్ 11.00,6.00,9.00 PM
MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్ 10.00,4.00,7.30,10.00
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 10.30,1.30,4.30,7.30,10.30
ASIAN cinemart సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.40,1.35,7.25,10.20
జెపి ఎ/సి - చందానగర్ 10.40,4.30,7.25,10.20

విశ్వనాథ్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.30,2.30,6.30,9.30
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
శ్రీకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.30,2.30,6.30,9.30
తారకరామ 70 ఎ/సి - కాచిగూడ 11.00 AM 6.00 PM
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.15,2.30,6.15,9.45
శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర -కర్మన్‌ఘాట్ 11.15,2.15,6.30,9.30
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,6.00,9.00
సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
బిఆర్ హైటెక్స్ 70 ఎ/సి - మాదాపూర్ 11.00,2.15,6.00,9.15
తాక్యూరి 70 ఎ/సి-ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ 70 ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
వైజయంతి 70 ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00
ఏషియన్ ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సినిమాస్- ఖైరతాబాద్ 11.15,6.30,9.30
విఎల్ఎస్ శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.30,6.00,9.15
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

వరంగల్ జిల్లా
రాధిక 70 ఎ/సి - వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
పివిఆర్ యస్2 - వరంగల్
అమృత ఎ/సి - హన్మకొండ
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
SVC సూర్యకళామందిర్ ఎ/సి - మహబూబాబాద్
SVC దేవి ఎ/సి - జనగాం
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
ఖమ్మం జిల్లా
SVC శ్రీతిరుమల - ఖమ్మం
SVC పూర్ణ - కొత్తగూడెం
విజయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి

కరీంనగర్ జిల్లా
మమత ఎ/సి - కరీంనగర్
SVC ప్రతిమా - కరీంనగర్
ముక్తాఎ2శ్రీనివాస - కరీంనగర్
ప్యారడైజ్ సినిమాస్ - కరీంనగర్
ఎబిఆర్‌భారత్ - కరీంనగర్
శ్రీనివాస - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల
శ్రీరామ ఎ/సి - సుల్తాన్‌బాద్
యస్ఆర్ ఎ/సి - మంథని
నిజామాబాద్ జిల్లా
లలితమహల్ - నిజామాబాద్
ఉషాప్రసాద్ - నిజామాబాద్
పివిఆర్ వేణుమాల్ - నిజామాబాద్
పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్

వి.శాంతి ఎ/సి - కామారెడ్డి
మహబూబ్‌నగర్ జిల్లా
ఎవిడి తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
SVC రామకృష్ణ - షాద్‌నగర్
రంగ 70 ఎ/సి - వనపర్తి
SVC వెంకటేశ్వర - గద్వాల్
నల్గొండ జిల్లా
SVC నటరాజ్ - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
నవ్య ఎ/సి - సూర్యాపేట్
ఏషియన్ తిరుమల - సూర్యాపేట్
విష్ణురామ్ సినిమాస్ - కోదాడ
శ్రీనివాస ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్ జిల్లా
నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
SVC జెమిని - మంచిర్యాల
తిరుమల ఎ/సి - నిర్మల్
మెదక్ జిల్లా
సాయిదత్త 35 ఎ/సి - మెదక్
వెంకటేశ్వర ఎ/సి - సిద్దిపేట్
సితార 70 ఎ/సి - సంగారెడ్డి
రంగారెడ్డి జిల్లా
శైలజ ఎ/సి - వికారాబాద్
SVC శ్రీతిరుమల - తాండూర్
రాయచూర్
మిరజ్ ఎ/సి - రాయచూర్


## ఘనంగా అనాథ యువతుల పెళ్లిళ్లు

- అన్నీ తామై ముందుండి వివాహాలు జరిపించిన మోహన్‌రావు దంపతులు
- హాజరైన ఎమ్మెల్యే, ప్రముఖులు, ఐసీడీఎస్ అధికారులు, మహిళా సంఘాల సభ్యులు



వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది, మోహన్‌రావు దంపతులు తదితరులు

నర్సంపేట, మార్చి12: వరంగల్ జిల్లా నర్సంపేటలో అనాథ యువతులకు బుధవారం ఒకే వేదికపై ఘనంగా వివాహం జరిపించారు. నర్సంపేట మండలం భోజ్యానాయక్ తండాకు చెందిన పాపవత్ బిచ్యునాయక్-బుల్లెమ్మ దంపతుల పెద్ద కూతురు గీతిక (రోజా) వివాహం గణేశ్‌తో, చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన అందె వెంకటేశ్వర్లు-వరలక్ష్మీ దంపతుల పెద్ద కూతురు అశ్విని (నాగరాణి) వివాహం రాకేశ్‌తో వైభవంగా జరిగింది. మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్, సంజీవని ఆశ్రమం చైర్మన్, ప్రముఖ వైద్యుడు అర్శనపెల్లి మోహన్‌రావు-వినోద దంపతులు అన్నీ తామై ముందుండి పెళ్లిళ్లు చేశారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, పట్టణ ప్రముఖులు, ఐసీడీఎస్ అధికారులు, మహిళా సంఘాల సభ్యులు భారీగా తరలివచ్చి ఆ జంటలను నిండు మనసుతో ఆశీర్వదించారు. తల్లిదండ్రులు కోల్పోయి నిరాశ్రయిలైన పిల్లలకు ఆశ్రమంలో ఆశ్రయం కల్పించి విద్యాబుద్ధులు నేర్పించి ప్రయోజకులను చేసి మంచి సంబంధాలు చూసి పెళ్లిళ్లు చేసిన మోహన్‌రావు-వినోద దంపతులను పలువురు అభినందించారు.రోజా-గణేశ్‌ల వివాహంలో ఎన్‌ఆర్ఐ మహేశ్‌రావు-లక్ష్మీ దంపతులు అమెరికా నుంచి వచ్చి కాళ్లు కడిగి కన్యాదానం చేశారు. గీతిక (రోజా) వివాహం గణేశ్‌తో జరుగగా, ఆమె మేనమామ కాళ్లు కడిగారు.

**మా పిల్లల పెళ్లిళ్లు చేసినట్టు అనిపించింది : మోహన్‌రావు-వినోద దంపతులు**

దాతల సహకారంతో ఇద్దరు అనాథ యువతుల పెళ్లిళ్లు చేసి వారిని అత్తారింటికి పంపిస్తున్నామని అర్శనపెల్లి మోహన్‌రావు-వినోద దంపతులు తెలిపారు. మా ఇంటి పిల్లలకే పెళ్లి చేస్తున్నట్లు అనిపిస్తుందన్నారు. రానున్న రోజుల్లో వారి మంచి, చెడులను కూడా చూస్తామని పేర్కొన్నారు. వీరి పెళ్లిళ్లు దాతలు టెట్రా సాఫ్ట్ ఇండియా సీఈవో రాంశేషు-చంద్ర, బొమ్మినేని రమాదేవి, ఎస్ మహేశ్‌రావు-లక్ష్మి, దుగ్యాల పాపారావు, ఎం చంద్రశేఖర్-రాజ్యలక్ష్మి, గీత-సుధాకర్‌రావు, మురార్‌అలీ-నషీమ్ బర్నాని, సైఫా సురేశ్, అతని మిత్రులు, సిటిజన్ క్లబ్ సభ్యులు సహకారంతో నిర్వహించినట్లు డాక్టర్ మోహన్‌రావు తెలిపారు. కార్యక్రమంలో నర్సంపేట ఐసీడీఎస్ సీడీపీవో మధురిమ, అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతిరెడ్డి, కస్తూరి బాయి మహిళా మండలి అధ్యక్షురాలు గుర్రపు అరుణ, కోశాధికారి గుడిపూడి అరుణ, కార్యవర్గ సభ్యులు జయప్రద, సరళ, అన్నపూర్ణ, విజయలక్ష్మి, ఉష, ఉమాదేవి, శ్యామల, తేజమ్మ, శిరీష, కళావతి, కవిత, సూపర్‌వైజర్లు రాధ, మాధవి, సంకినేని జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## అత్తాకోడళ్లపై తిరుగుబాటు

- పాలకుర్తి కాంగ్రెస్‌లో తీవ్ర అసంతృప్తులు
- అధిష్ఠానానికి ఫిర్యాదు చేసిన నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు
- ఝాన్సీరెడ్డి, యశస్వినీరెడ్డి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని మండిపాటు




ఝాన్సీరెడ్డి, ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

దేవరుప్పుల, మార్చి 12: పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్‌లో తిరుగుబాటు మొదలైంది. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, ఆమె అత్త కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా చెప్పుకొనే ఝాన్సీరెడ్డిపై నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు ఏకంగా తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌కు ఫిర్యాదు చేసే దాకా వచ్చింది పరిస్థితి. ఝాన్సీరెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జిగా చెలామణి అవుతూ పార్టీ కోసం యశస్వినీరెడ్డి గెలుపు కోసం కష్టపడి పనిచేసిన నాయకులను అణచివేస్తున్నారని ఫిర్యాదు చేశారు. దేవరుప్పుల మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత పీఏసీఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తిగౌడ్ ఏకంగా ఝాన్సీరెడ్డి, యశస్వినీరెడ్డిలపై బహిరంగ విమర్శలకు దిగడం నియోజక వర్గంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఝాన్సీరెడ్డి, యశస్వినీరెడ్డిలు ఇద్దరు కలిసి నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను ఖతం చేస్తున్నారని దేవరుప్పుల మండలం సింగరాజుపల్లికి చెందిన ఉస్మానియా విద్యార్థి ఇప్ప పృథ్వీరెడ్డి బహిరంగ విమర్శలకు దిగాడు. తొర్రూరు మండలంలోని సురేశ్ అనే యువకుడు అత్తాకోడళ్లపై విరుకుపడ్డాడు. నియోజకవర్గంలో రోజురోజుకూ అత్తాకోడళ్లపై వ్యతిరేకత పెరుగుతుండడంతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో వారు అయోమయానికి గురవుతున్నారు. ఇలా అయితే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలవడం కష్టమేనని కాంగ్రెస్ శ్రేణులే బహిరంగంగా చెప్పడం గమనార్హం. ఝాన్సీరెడ్డికి కమిషన్లపై, ల్యాండ్ మాఫియాపై, గుట్టలు, క్రషర్లపై ఉన్న ప్రేమ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిపై లేదని కార్యకర్తలు, నాయకులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఎన్నికల ముందు, ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ నుంచి వచ్చిన నాయకులే ఝాన్సీరెడ్డి, యశస్వినీరెడ్డి పెద్దపీట వేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కూడా సీనియర్ నాయకుడు టీ పీసీసీ కార్యదర్శి కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డిని కాదని తన బంధువు హనుమాండ్ల తిరుపతిరెడ్డికి ఇవ్వడంతో తొర్రూరు కాంగ్రెస్‌లో విభేదాలు భగ్గుమన్నట్లు సమాచారం. ఝాన్సీరెడ్డి చుట్టూ బంధువుల పీఏలదే రాజ్యం నడుస్తోందని వారు వాపోతున్నారు.

## కాంగ్రెస్‌కు ఓటేసి మోసపోయినం సారూ..

### ఎర్రబెల్లితో మాట్లాడిన రైతులు

దేవరుప్పుల, మార్చి 12: 'కాంగ్రెస్‌కు ఓటేసి మోసపోయినం.. మాయమాటలు నమ్మి ఓటేసి దేవునసొంటోన్ని ఒడగొట్టినం సారూ' అంటూ చింతబాయి తండా వద్ద మాజీ మంత్రి ఎర్రబెల్లిని చుట్టుముట్టారు రైతులు. దేవరుప్పుల మండలంలో బుధవారం పర్యటించిన దయాకర్‌రావు చింతబాయి తండా వద్దకు రాగానే కారుకు అడ్డం తిరిగిన రైతులు తమ గోడు వెల్లబోసుకున్నారు. పొలాలు దుమ్ము దుమ్ము ఎండినయ్.. మీరుంటే ఎండకపోవు.. యాసంగి, వానకాలం చెరువులు నింపేది. ఇప్పుడు మాటలేకాని చేతలులేవు సారూ అంటూ వాపోయారు రైతులు. సింగరాజుపల్లికి చెందిన కర్రె లక్ష్మయ్య ఎర్రబెల్లితో మాట్లాడుతూ తాను కాంగ్రెస్‌కే ఓటేసిన రుణమాఫీ అయితదని ఆశపడ్డ. ఇద్దరు కొడుకులకు, నాకు ఎవరికి కాలే, రైతు భరోసా పడలే, రేషన్‌కార్డు రాలే.. రేవంత్‌రెడ్డి మమ్ములను మోసం చేసిండు. మాటలతోని బురిడీ కొట్టిచ్చిండు. పొలంల వరితో పాటు, నువ్వులు, ఉలువలు, కంది పంటలు వేసిన. రూ. 4లక్షల పెట్టుబడి పెట్టిన. అంతా ఎండిపోయింది. గింజ చేతికిరాదంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. రైతులతో ఎర్రబెల్లి మాట్లాడుతూ నియోజకవర్గంలో వంద గ్రామాల్లో పంటలు ఎండాయి. నీళ్ల కోసం పాటుపడుతున్న కానీ అధికారులు సరే అంటుండ్రు.. నీళ్లు వదులుతలేరు. మన పాలన ఉంటే ఇట్ల జరగకపోవు.. అధైర్యపడకండి. మళ్ల వస్తది బీఆర్ఎస్. ఈ తప్పు మటుకు చేయకండి. రైతుల కోసం ఆరాటపడెటోన్ని ఒడగొట్టి. రియల్ ఎస్టేట్ వ్యాపారిని గెలిపిస్తే గిట్లనే ఉంటదని రైతులతో అన్నారు.



చింతబాయి తండా వద్ద రైతులతో మాట్లాడుతున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

## 'ప్రభ' కోసం పాకులాట!

- కొమ్మాల జాతర వేదికగా బల నిరూపణకు రెడీ?
- వేర్వేరుగా ప్రభ బండ్లు సిద్ధం చేస్తున్న కొండా, రేవూరి వర్గీయులు
- మరోసారి బహిర్గతం కానున్న వర్గపోరు



కొమ్మాల స్టేజీ వద్ద సిద్ధమవుతున్న మంత్రి సురేఖ వర్గం ప్రభ బండి, పక్కనే ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి ప్రభ బండి

గీసుగొండ, మార్చి 12 : వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని కొమ్మాల శ్రీలక్ష్మీనర్సింహస్వామి జాతరకు కాంగ్రెస్ నుంచి రెండు ప్రభ బండ్లు సిద్ధమవుతున్నాయి. మంత్రి సురేఖ, ఎమ్మెల్యే రేవూరి వర్గీయులు వేర్వేరుగా తయారు చేస్తున్నారు. జాతర నేపథ్యంలో మరోసారి వర్గపోరు బహిర్గతం కానుండగా, పోలీసులు ఏం చేస్తారోనని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఎన్నికల్లో గెలిచిన నాటి నుంచి మంత్రి సురేఖ, ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుండగా, మంత్రి వద్దకు వెళ్లే మండల నాయకులను ఎమ్మెల్యే దూరం పెడుతున్నారు. 10 రోజుల క్రితం కొంతమంది నాయకులను ఎమ్మెల్యే సస్పెండ్ చేయడంతో వారంతా మంత్రి కొండా సురేఖ, మరళీధర్‌రావును కలిశారు. తమను ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని, పార్టీ నుంచి సస్పెండ్ చేశారని మొరపెట్టుకున్నారు. దీంతో వారికి తానున్నానని మంత్రి భరోసా ఇవ్వడంతో పాటు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ఉన్న వారందరికీ ఆశ్రయమిచ్చారు. ఈ నేపథ్యంలోనే ఈ నెల 14న జరిగే కొమ్మాల జాతరకు ఎమ్మెల్యే తన వారితో కొత్త ప్రభ బండి కట్టిస్తుంటే మంత్రి సురేఖ వర్గానికి చెందిన వారు మరొకటి సిద్ధం చేస్తున్నారు. ముఖ్యనాయకుల ఆహ్వానం మేరకు బుధవారం కొండా మురళీధర్‌రావు కొమ్మాల స్టేజీ వద్ద తయారవుతున్న ప్రభబండి వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవుల కోసం వచ్చిపోయే వారితో ఏంకాదని, తాను అండగా ఉంటానని, ఎవరికీ భయపడొద్దంటూ మీసం మెలేశారు. ఈ క్రమంలో కొమ్మాల జాతర సందర్భంగా ఇరు వర్గాలు ప్రభ బండ్లతో బలాబలాలు చూపించేందుకు సిద్ధమవుతుండడంతో ఎలాంటి గొడవలు జరుగుతాయోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగుతాయోనని భయాందోళనకు గురవుతున్నారు. పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారోనని ప్రజలు చర్చించుకుంటున్నారు.